క్లుప్తంగా

ఉపాధ్యాయుడికి సన్మానం



వనపర్తి రూరల్: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గణేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయుడు సంజీవయ్యను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో గిరిరాజచారి, వెంకటేశ్వరగుప్తా, వరచారి, రుద్రమదేవి, రవి, పీడీ శ్రీనివాసులు, షఫీ, స్వరూప, గోపాల్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



వీపనగండ్ల: ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన బాలకృష్ణ ఇటీవల మరణించారు. పంచాయతీరాజ్ ఉద్యోగులందరూ కలిసి రూ.50వేలు జమచేసి, నగదును ఎంపీడీఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. మృతుడి కుమార్తె పేరుపై పోస్టాఫీస్‌లో ఈ డబ్బులను జమ చేయాలని కుటుంబ సభ్యులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శేఖర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక



వనపర్తి రూరల్: మండలంలోని కడుకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం పవన్‌కుమార్, దాకేశ్వరి, ఆసీయాబేగం, రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నిరంజన్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 5న గద్వాల జిల్లా కేంద్రంలోని తేరు మైదానంలో నిర్వహించిన 14 ఏళ్ల లోపు బాలబాలికల హాకీ క్రీడాకారుల ఎంపికలో వీరు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ నెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి హాకీ క్రీడల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా హాకీ జట్టు తరఫున వీరు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులను హెచ్‌ఎం మదిలేటి, ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు.

అ'పూర్వ' సమ్మేళనం



కొత్తకోట రూరల్: మండలంలోని పాలెం అప్పర్ ప్రైమర్ స్కూల్‌లో 2004–2005 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదువుకున్న విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 13ఏళ్ల వయస్సులో విడిపోయిన వారు 20ఏళ్ల తర్వాత మళ్లీ కలుకున్నారు. ఈ సందర్భంగా ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకుని సంబరపడ్డారు. నాడు పాఠాలు చెప్పిన గురువులు మల్లికార్జున్, శ్రీనివాస్‌శర్మ, రవిశంకర్, సుదర్శన్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరమ్మ, సూర్యకళ, అనూజ కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజశేఖర్, కురుమూర్తి, రవి, మన్నెం, మహేష్, అనిత, ఫక్రునిసా, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

వనపర్తి రూరల్: గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలతో పాటు గుర్తింపు కార్డులు అందజేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు డిమాండ్‌చేశారు. మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి కలెక్టరేట్ ఏఓ భానుప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నెల నెలా జీతాలు రాక కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, నాయకులు ఆర్యన్ రమేష్, రాము, మధు, రాములు, పుష్ప, హనీఫ్, ఎల్లస్వామి, బాలకృష్ణ, రామచంద్రయ్య, విరాట్, పుల్లయ్య, నారాయణ పాల్గొన్నారు.





కొత్తకోటలో..



కల్వరాలలో..



మదనాపురంలో..



పాన్‌గల్ మండలం దావాజిపల్లి యూపీఎస్‌లో..

రాజ్యాంగం దేశానికి దిక్సూచి

సాక్షి, నెట్‌వర్క్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నేతృత్వంలో రచించబడిన రాజ్యాంగం దేశానికి, ప్రజాస్వామ్యానికి దిక్సూచి లాంటిదని ఉద్యోగులు, నాయకులు, వక్తలు అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తి భవిష్యత్ తరాలు కొనసాగించాలని కోరారు. రాజ్యాంగంలో సమైక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి లక్ష్మీకాంత్, ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ సుగుణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, హెచ్‌ఎం కురుమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎన్‌జే బోయేజ్, నిక్సన్, భరత్‌భూషణ్, అధ్యాపకులు మహమ్మద్ షకీల్‌అహ్మద్, చక్రపాణిరెడ్డి, రామకృష్ణ, గిరిధర్, సాయులు, రాకేష్, యాదయ్య, బీజేపీ నాయకులు క్యామ భాస్కర్, మేర్వరాజు, అశోక్, నారాల నారాయణ, నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖాధికారి కల్వరాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లాఘనపురం తెలుగుమీడియం కేజీబీవీలో విద్యార్థుల రంగవల్లులు



ఆత్మకూర్‌లో..



శంకరమ్మపేటలో..



అమరచింతలో..



గోపాల్‌పేట బాలికల పాఠశాలలో..

నేడు హెచ్‌ఎంల సమావేశం

పాన్‌గల్: మండలంలోని పీఎస్, యూపీఎస్, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఎఫ్ఎల్ఎన్, న్యాస్, యూడైస్ ప్లస్, జీపీ, ఈపీ, ఎఫ్‌పీ, మధ్యాహ్న భోజనం నిర్వహణ, అపార్ ఐడీ, ప్రశస్త్ యాప్ తదితర అంశాలపై చర్చించనున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. సమావేశానికి హాజరయ్యే హెచ్‌ఎంలు నో డాటా పౌండ్ డిక్లరేషన్ ఫామ్స్ తీసుకొనిరావాలని ఆయన సూచించారు.

శైలజ కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి

ఖిల్లాఘనపురం: ఆశ్రమ పాఠశాలలో చదువుతూ విరోచనాలతో ప్రభుత్వ ఆస్పత్రిలో చేరి సరైన వైద్యం అందకపోవడంతో మృతిచెందిన శైలజ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి బెన్నూరు ఆశన్న మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాద్ సిటీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాలలో కలుషిత ఆహారం తిని విరోచనాలు, వాంతులకు గురికావడంతో ప్రభుత్వం ఆస్పత్రిలో చేర్పించారన్నారు. 20 రోజుల పాటు ఆస్పత్రిలో ఉన్నప్పటికీ సరైన వైద్యం అందక మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే పరిహారం అందించడంతో పాటుగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

గోపాల్‌పేట: రేవల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నూతనంగా విడుదల చేసిన ఓటరు జాబితాపై ఆయా పార్టీల మండల అధ్యక్షుల నుంచి అభ్యంతరాలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నుంచి అజయ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నుంచి పర్వతాలు, సీపీఎం నుంచి మహేష్, బీఆర్ఎస్ నుంచి రఘురామారావు హాజరై ఓటరు లిస్టును పరిశీలించారు. సీపీఎం నుంచి హాజరైన మహేష్ చీర్కపల్లి ఓటరు లిస్టులో కొన్ని డబుల్ ఓట్లు, మరణించిన వారి పేర్లు కొన్ని అలాగే ఉన్నాయని, బీఎల్ఓ గ్రామస్తులకు సహకరించడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బుధవారం సెక్రెటరీ ఇతర అధికారుల ద్వారా అన్ని ఇబ్బందులను తొలగిస్తామని ఎంపీఓ నరసింహారెడ్డి చెప్పారు.



ఓటరు జాబితా పరిశీలిస్తున్న నాయకులు

పొగాకు వినియోగాన్ని నిర్మూలిద్దాం

పాన్‌గల్: పొగాకు, వాటి అనుబంధ ఉత్పత్తుల వినియోగాన్ని నిర్మూలించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండలంలోని మాందాపూర్ ఉన్నత పాఠశాలలో టోబాకో ఫ్రీ జోన్ కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. పొగాకు అనుబంధ ఉత్పత్తులను వినియోగించడంతో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్, చర్మం ముడతలు పడటం, త్వరగా వృద్ధాప్యం రావడం, మానసిక రుగ్మతలకు కారణమవుతుందన్నారు. దీంతో విద్యార్థులు పొగాకు ఉత్పత్తుల వినియోగం, పొగ తాగటం ద్వారా వచ్చే అనర్థాలపై గ్రామంలో ప్రజలకు వివరిస్తూ, వాటి వాడకం నిర్మూలించాలన్నారు. విద్యార్థులు రాజ్యాంగ ఆశయాలు, విలువలను కాపాడాలని, మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల జీహెచ్‌ఎం ఆనంద్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యపై దృష్టి సారించాలన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ శ్రీకాంత్

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : ఐద్వా

అమరచింత: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమవుతోందని.. ఆరు గ్యారంటీల హామీలను ఇంకెప్పుడు అమలు చేస్తారని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలోని జీఎస్ భవన్‌లో జరిగిన ఐద్వా ముఖ్య నాయకుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఆర్థిక భరోసా కింద ప్రతి నెల మహిళలకు రూ.2,500 జమ, ఆసరా పింఛన్లను రూ.2,016 నుంచి రూ.4,016కు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.4,016 నుంచి రూ.6,016 పెంచి అందించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు బహిర్భూమికి వెళ్లే సంప్రదాయనికి స్వస్తి పలకాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.50 వేల సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో అనంతమ్మ, వసంత, మాణిక్యమ్మ, శాంత, భాగ్యమ్మ, మెర్లిన్, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగించిన కార్మికులు

ఆత్మకూర్: మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం సెల్‌ఫోన్ దొరకడంతో పోలీసుల ద్వారా బాధితుడికి ఫోన్ అందజేశారు. ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ గుంటిపల్లికి చెందిన సహదేవుడు స్థానిక డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఓ హోటల్ వద్ద సహదేవుడు ఫోన్ పడిపోయినా.. గమనించకుండా వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం విధులకు హాజరైన కార్మికులు రేణుక, కమలమ్మ కు ఫోన్ దొరకడంతో మున్సిపల్ అధికారులకు ఈ విషయాన్ని చేరవేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ అప్పగించడంతో బాధితుడిని పిలిపించి ఫోన్ అప్పగించినట్లు వివరించారు. ఈసందర్భంగా కార్మికులను పోలీసులు, స్థానికులు, పురపాలిక అధికారులు అభినందించారు.

'ప్రజాపాలన'లో అందరికీ సంక్షేమం

కొత్తకోట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మండలంలోని అమడబాకులలో ఎంపీడీఓ చెన్నమ్మ పర్యటించారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండలంలోని ప్రతి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు ప్రారంభించామన్నారు. అమడబాకుల శివారులో గల చెరువును అమృత సరోవర్ కింద పూడిక తీయడంతో నీటితో నిండుగా ఉండగా అక్కడికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం ఉపాధిహామీ పనులు 100రోజులు పూర్తి చేసుకున్న ఇద్దరు కూలీలను సన్మానించారు. గ్రామస్తులు, రైతులతో కలిసి గ్రామానికి చెందిన ఓ రైతు పొలం లెవలింగ్ కోసం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ రాములు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లలిత, రైతులు రంగారెడ్డి, బోయ వెంకటయ్య, కొల్లపల్లియాదవ్, శంకర్ ఉన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విజయోత్సవాల సందర్భంగా అన్నారం, అన్నారంతండా గ్రామాల్లో ఉపాధి హామీ పనులల్లో భాగంగా పశువుల షెడ్లు, భూమి చదును చేయుట, పంట పొలాలకు రహదారులు వంటి పనులు గ్రామానికి ఒక్కటి చొప్పున మార్కింగ్ ఇచ్చి పనులు ప్రారంభించినట్లు ఎంపీడీఓ గోవింద్‌రావు పేర్కొన్నారు. మండలంలోని గోప్లాపూర్‌లో సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘురాములు, ఏపీఓ కుర్మయ్య, ఈసీ అంజన్‌రెడ్డి, టీఏ సురేష్, కాంగ్రెస్ నాయకులు పుల్లారావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్ల వాడకంపై అవగాహన

పాన్‌గల్: డ్రోన్ల వాడకంపై గ్రామాల్లో రైతులకు అవగాహన పెంచాలని ఏఓ రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రైతు నేస్తంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు. డ్రోన్ల వినియోగంపై రైతులను చైతన్యం చేయాలని రైతు నేస్తంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచించినట్లు ఏఓ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు అందుబాటులోకి వస్తుండటంతో రైతులకు కాస్త ఊరట కలిగిస్తుందని, పంటలకు డ్రోన్ల సాయంతో మందులు పిచికారీ చేయడంతో వేగంగా పనులు పూర్తి కావడం, వ్యయం తగ్గుతుందన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

మదనాపురం: మండలంలోని దుప్పల్లిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ.. 'ప్రైవేట్ వ్యాపారులే దిక్కు' అనే శీర్షికతో శనివారం సాక్షి దినపత్రిక వార్త ప్రచురించింది. దీంతో అధికారులు ఆగమేఘాల మీద స్పందించారు. మంగళవారం తహసీల్దార్ అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టినా.. తూకాల్లో మోసాలు జరిగినా సహించేది లేదన్నారు. కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు అక్కల మహాదేవన్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, సిద్ధమాసన్న, శేఖర్, ఖాజమైనోద్దీన్, నాగరాజు, లక్ష్మీనారాయణ, నజీర్, లక్ష్మయ్య, చక్రవర్ధన్‌రెడ్డి, ఖాజాబాయి తదితరులు పాల్గొన్నారు.



దుప్పల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అధికారులు

'కార్యకర్తలకు అండగా ఉంటాం'

ఆత్మకూర్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని, వారి కృషి ఫలితంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ నాయకుడు తెలుగు పోషన్న కుమార్తె శ్రావణి బలవన్మరణానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆస్పత్రిలోని మార్చురీలో శ్రావణి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోషన్న కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు, అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రహ్మతుల్లా, పరమేష్, శ్రీను, తులసీ రాజ్, రవికాంత్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, గణేష్, వినయ్‌రెడ్డి, సాయిరాఘవ, మచ్చేందర్‌గౌడ్, తెలుగు నాగేష్ తదితరులు ఉన్నారు.



ఆత్మకూర్‌లో పోషన్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మదనాపురం: మండలంలోని రామన్‌పాడుకు చెందిన రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ రాములు అనారోగ్యంతో బాధపడుతుండడంతో మంగళవారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కృష్ణయ్యయాదవ్ పరామర్శించారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిట్ల యాదగిరి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గన్నేపల్లి మనోజ్ కుమార్, నాయకులు చాంద్‌పాషా, కురుమూర్తి, రాజ్‌కుమార్, వెంకటేష్ యాదవ్, ఆనంద్ గౌడ్, మాసన్న, ఖాజా మైనుద్దీన్ తదితరులు ఉన్నారు.

సమగ్ర సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

పాన్‌గల్: మండలంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి సేకరించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు ఎంపీడీఓ గోవింద్‌రావు మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని 28 జీపీల్లో సర్వే వంద శాతం పూర్తి కావడంతో మొత్తం 12,090 ఇళ్ల ద్వారా సేకరించిన వివరాలను ఎంపీడీఓ కార్యాలయంతో పాటు ఎమ్మార్సీ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు ప్రైవేటు వ్యక్తులను కూడా ఆన్‌లైన్ నమోదుకు వినియోగిస్తున్నామన్నారు. రెండు రోజులుగా నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సేకరించిన వివరాలను తప్పులు లేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు.



పాన్‌గల్ ఎమ్మార్సీ కార్యాలయంలో సర్వే వివరాలను నమోదు చేస్తున్న ఆపరేటర్లు

మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి

పాన్‌గల్: మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని ఎంఈఓ శ్రీనివాసులు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని మల్లాయిపల్లి, కొత్తపేట, మాందాపూర్, చింతకుంట గ్రామాల్లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మెనూ ప్రకారం భోజనం నాణ్యతగా అందించాలని, వంట గది, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల సిబ్బందికి సూచించారు. డిసెంబర్ 4న నిర్వహించే న్యాస్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. చింతకుంట ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం సెక్యానాయక్ ఆధ్వర్యంలో ఎంఈఓను శాలువాతో ఘనంగా సన్మానించారు.

మదనాపురం: విదార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జేఎం మిషేక్ సిబ్బందికి సూచించారు. మంగళవారం కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్‌పై ఉందన్నారు. పాఠశాలలో 12 సీసీ కెమెరాలు ఉండగా.. ఏడు మాత్రమే పనిచేస్తుండడంపై మండిపడ్డారు. మిగతా వాటికి వెంటనే మరమ్మతు చేయించాలన్నారు. చలికాలంలో విద్యార్థులు స్నానాలు చేయడానికి గీజర్లు, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.



మల్లాయిపల్లిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాసులు



మదనాపురం గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మిషేక్

ఖిల్లాఘనపురం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి సుధీర్‌కుమార్ రెడ్డి, నోడల్ అధికారి లక్ష్మీకాంత్, విద్యాధికారి జయశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని మానాజీపేట, హరిజనవాడ మానాజీపేట, యూపీఎస్ మల్కాపురం పాఠశాలలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీ రాములు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అమరచింత: ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎస్ఐ సురేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రధాన రహదారికి ఇరువైపులా ఆటోలను ఆపడం ద్వారా దుకాణదారులకు వ్యాపారాలు జరగడం లేదని, అంతేకాకుండా ఇతర వాహనదారులకు సైతం ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అమరచింత నుంచి ఆత్మకూర్ వరకు ఆటోలు నడుపుకుంటున్న వారు తమ ఆటోలను మహాత్మాగాంధీ విగ్రహం వెనకాల ఉన్న బీసీ కాలనీ రహదారిపై వరుస క్రమంలో ఆపుకుని ఒక్కొక్క ఆటోను మాత్రమే ప్రధాన రహదారిపై ఉంచాలన్నారు. అమరచింత నుంచి మరికల్ వరకు, నాగల్‌కడ్మూర్, నర్వ ప్రాంతాలకు వెళ్తున్న ఆటోలు సైతం ఇదే నియమాలను పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సురేష్

వాల్‌పోస్టర్ విడుదల

అమరచింత: 'హలో మాల చలో హైదరాబాద్' మాలల సింహగర్జన సభను విజయవంతం చేసేందుకు మాలలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతూ మంగళవారం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ వీధ విష్ణువర్ధన్ మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్క మాల సింహ గర్జన సభ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామస్వామి, రాములు, రామ్మూర్తి, వెంకట్రాములు, శేఖర్, రమేష్, భార్గవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.